క్లుప్తంగా

దుప్పట్ల పంపిణీ

ఆకివీడు: స్థానిక అయిభీమవరం రోడ్డులో కట్టా కౌన్సిలర్ కట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో కట్టా వెంకన్న స్మారక ట్రస్టు ద్వారా శుక్రవారం పేదలకు, వృద్ధులకు 200 దుప్పట్లను పంపిణీ చేశారు. తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గరోతు విజయ్‌కుమార్ మాట్లాడుతూ వెంకన్న సేవలను కొనియాడారు. పేదలకు ఉచిత హోమియో వైద్యం అందజేశారన్నారు. అట్లూరి రంగారావు, కౌన్సిలర్ గేదల అప్పారావు, పొన్నాడ సుబ్బారావు, ఎస్కే వల్లీ పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

భీమవరం: మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తాడేరు రోడ్‌లో మూడు పేద కుటుంబాలకు శుక్రవారం 26 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. సంస్థ అధ్యక్షుడు బుద్ధరాజు వెంకటపతిరాజు అల్లు శ్రీనివాస్, టి.నలంద, సంస్థ కార్యదర్శి నర్సింహమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

భీమవరం: భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని పలు విద్యా సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భారత గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా సంస్థల్లో పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. భీమవరం కోర్టు ఆవరణలో మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి పి.శ్రీసత్యాదేవి జాతీయ పతాకావిష్కరణ చేశారు. జడ్జిలు బి.అప్పల స్వామి, ఎ.సురేష్‌బాబు, డి.ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వెంకటరమణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారన్నారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు, తోట భోగయ్య, తిరుమాని ఏడుకొండలు, మానేపల్లి నాగన్నబాబు, వీరరాఘవులు పాల్గొన్నారు.

- **భీమవరం అర్బన్:** ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీవో కె. వెంకటలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు పాల్గొన్నారు.
- **కాళ్ల:** ఎంపీడీఓ కార్యలయంలో ఎంపీపీ పెన్మెత్స శిరీష, ఎంపీడీవో ప్రభాకర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణారావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను నాయకులు, అధికారులు వివరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర పోటీల్లో విజేతలను ఎంపీపీ సత్కరించి అభినందించారు.
- **ఆకివీడు:** ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కందుల వాణి, పెదకాపవరం సచివాలయం వద్ద ఎంపీపీ కఠారి జయలక్ష్మి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై నాగబాబు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ కె.శ్రీనివాసరావు, నగర పంచాయతీ కార్యాలయంలో మేనేజర్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. పీఆర్ ఏఈ రమణమ్మ, ఏఓ ప్రియాంక, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఊసల బేబీ స్నేతు, కఠారి రామకృష్ణ, కేశవరావు, పాతపాటి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.
- **పాలకోడేరు:** పాలకోడేరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యులు పెద్దిశెట్టి లక్ష్మీ తులసి, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీతులసి, ఎంపీడీవో కాకర్లమూడి నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.
- **ఉండి:** మండలంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనక దుర్గ, ఎంపీడీఓ ఎస్.రవీంద్ర జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



భీమవరంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు

సెబ్ సీఐగా కాత్యాయిని ప్రసన్న



కె.కాత్యాయిని ప్రసన్న

ఆకివీడు: ఆకివీడు సెబ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కాత్యాయిని ప్రసన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సీఐ రామారావు బదిలీపై అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల నుంచి ఇక్కడకు కాత్యాయిని బదిలీపై వచ్చారు. అలాగే ఆకివీడు సెబ్ ఎస్సైగా ఏలూరు జిల్లా నుంచి యుగంధర్ ఇక్కడకు బదిలీ అయి బాధ్యతలు స్వీకరించారు.

చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డుపై హర్షం

భీమవరం: మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు రావడంపై పట్టణంలోని చిరంజీవి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక రెస్టుహౌస్ రోడ్డులో రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు ఉండపల్లి రమేష్‌నాయుడు, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగళ్ల వెంకటరమణ ముఖ్య అతిథులుగా కేక్ కట్ చేశారు. చల్లా రాము, చింతా లక్ష్మణ్, కొపర్తి కోటి పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

కాళ్ల: ఏలూరుపాడులో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై వీరభద్రం శుక్రవారం చెప్పారు. వీరి నుంచి రూ.8,300 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

- **భీమవరం అర్బన్:** దెయ్యాలతిప్పలో శుక్రవారం పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు హెచ్‌సీ పి.మహేశ్వరరావు చెప్పారు. ఆరు బైక్‌లు, రూ. 1100 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీకే ఓటు అడిగే హక్కు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: వచ్చే ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు కేవలం వైఎస్సార్ సీపీకి మాత్రమే ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఏఎంసీ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత నాలుగున్నర ఏళ్లుగా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటుగా నియోజకవర్గంలో పేదలకు ఇంటి స్థలాలిచ్చి, పట్టాలు ఇవ్వడమే కాక గృహ నిర్మాణాలకు రూ.1.80 లక్షల నిధులను అందించామన్నారు. ఒక్క భీమవరంలోనే 200 ఎకరాల భూములను సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేశామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేశారని, నవరత్న పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేశామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయడం సంతోష కరమన్నారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, నాయకులు వేండ్ర వెంకటస్వామి, గూడూరి ఉమాబాల, పేరిచర్ల నరసింహరాజు, తోట భోగయ్య కాండ్రేగుల నరసింహరావు, చినమిల్లి వెంకట్రాయుడు, తిరుమాని ఏడుకొండలు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'లో ప్రతిభ భేష్



పెద అమిరంలో క్రీడాకారులను సత్కరిస్తున్న పీవీఎల్

కాళ్ల: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో యువత నైపుణ్యం కనబరిచారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. పెదఅమిరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో విజేతలను శుక్రవారం ఆయన అభినందించారు. కోపల్లె దొడ్డనపూడి చెందిన క్రీడాకారులను సత్కరించారు. ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు నిర్వహణలో భాగంగా మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో పోటీల్లో మండల క్రీడాకారులు రాణించడం అభినందనీయమని అన్నారు. ఎంపీపీ పెనుమత్స శిరీష, పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

























స్వాతంత్య్ర సమర యోధుల వారసులకు సత్కారం



యోగీంద్రకుమార్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

పాలకోడేరు: ఎన్నో త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్య్రం తీసుకువచ్చి న సమరయోధుల ను స్మరించుకోవ డం, వారి వారసులను సత్కరించుకోవడం మన కర్తవ్యం అని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన వేడుకల్లో సర్దార్ దండునారాయణరాజు మనుమడు మంతెన యోగీంద్ర కుమార్‌ను కలెక్టర్ ప్రశాంతి శాలువాకప్పి, మెమెంటోతో సత్కరించారు. జేసీ సుందరరామిరెడ్డి మాట్లాడుతూ సర్దార్ దండు నారాయణరాజు స్వాతంత్ర పోరాటం లో పాల్గొని జైలుకు కూడా వెళ్లారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, తొలి జెడ్పీ చైర్మన్‌గా సేవలందించి జిల్లా అభివృద్ధికి కృషి చేశారన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం,
కాళ్ళకూరు గ్రామం, కాళ్ళ మండలం, ప.గో.జిల్లా. ఫోన్ : 08816 245341,8985244445

సీల్డ్ టెండరు ప్రకటన

ఆర్.సి. సంఖ్య : 4/2023 — తేది : 26.01.2024

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, కాళ్ళకూరు వార్కి ఈ క్రింది తెలిపిన బిట్లు సీల్డ్ టెండర్లు ద్వారా కోరబడుచున్నవి.

వ. నెం	వివరములు	టెండరు స్వభావం	కాలపరిమితి	ధరావత్తు సొమ్ము రూ.	టెండరు షెడ్యూల్ ఖరీదు రూ.	టెండరు షెడ్యూలు జారీచేయు తేది.	టెండరు దాఖలు చేయుటకు ఆఖరు తేది సమయం	టెండరు తెరచు తేది/సమయం
1	ప్రసాదం లడ్డు పోటులు, పిండివంటలు సప్లయి చేయుట	సీల్డు టెండరు	ది.01.04.2024 నుండి ది.31.03.2025 వరకు (1సం.కు)	2,000/-	100/-	ది.29.01.2024 నుండి ది.11.02.2024 సా.5 గం.ల వరకు	ది.12.02.2024 ఉదయం .గం.10.00ని.లకు	ది.12.02.2024 ఉదయం.గం .10.30ని.లకు
2	లామినేషన్ ఫోటోలు, [illegible] సప్లయి చేయుట	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--
3	[illegible] సప్లయి చేయుట	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--
4	[illegible]	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--
5	షామియానా (టెంట్లు వేయుట)	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--
6	పూలు, పూలదండలు సప్లయి చేయుట	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--
7	[illegible] సప్లయి చేయుట	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--
8	[illegible]	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--
9	ప్రసాదం తయారు [illegible] చేయుట	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--
10	పాలు, పెరుగు సప్లయి చేయుట	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--
11	[illegible] సప్లయి చేయుట	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--	--డిటో--

కాళ్ళకూరు, ది.26.01.2024 — ఇతర వివరములకు దేవాలయ కార్యాలయం పని వేళల యందు సంప్రదించగలరు. శ్రీ స్వామి వారి సేవలో... కార్యనిర్వహణాధికారి